పోలింగ్ నేపథ్యంలో పాఠశాలలకు సెలవు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి పోలింగ్ ఈ నెల 27న జరుగుతున్న దృష్ట్యా అన్ని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్య కమిషనర్ ఆ రోజు సెలవు ప్రకటించారని జిల్లా పాఠశాల విద్యా అధికారి కె.వాసుదేవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అందరు ఉప విద్యాశాఖాధికారులకు, మండల విద్యాశాఖాధికారులకు, అన్ని ప్రయివేటు ప్రభుత్వ యాజమాన్యాల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దీన్ని గుర్తించాలన్నారు. డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు ఈ నెల 27న అని యాజమాన్యాల పాఠశాలలకు, విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారన్నారు. దీన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు.

ముగిసిన ప్రచారం

- 27న గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి పోలింగ్
- ఏర్పాట్లు పూర్తి చేసిన యంత్రాంగం
- ప్రలోభాలకు తెర లేపిన కూటమి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పట్టబద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం మంగళవారంతో ముగిసింది. చివరి రోజున అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థుల తరుపున టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ప్రచారం చేయగా పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులు తరుపున ప్రజా సంఘాల నాయకులు, ఆయన అభిమానులు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ నెల 27న పోలింగ్ జరగనుంది. రెండు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోనూ అధికార యంత్రాంగం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఈ ఎంఎల్‌సి స్థానానికికి పిడిఎఫ్ అభ్యర్థి దిట్ల వీరరాఘవులు, కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌తో పాటూ మొత్తంగా 35 మంది బరిలో ఉన్నారు. ఎన్నికల ప్రచారం ముగియడంతో మద్యం షాపులు మూతబడ్డాయి.

పిడిఎఫ్, కూటమి మధ్యే ప్రధాన పోటీ..?

35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ ప్రధానంగా పిడిఎఫ్, కూటమి మధ్యనే పోటీ ఉన్నట్టు అందరూ భావిస్తున్నారు. పిడిఎఫ్‌కు ఆది నుంచి గట్టి పునాది ఉంది. అంతే కాకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లతో పాటూ పలు ప్రజాసంఘాలు ఆయనకు మద్దతుగా ఉన్నాయి. అంతేకాకుండా పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలు, వారి నిబద్ధతకు ప్రజల్లో మంచి పేరు ఉందే. ఇదే వారిని గెలుపుబాటలో నడిపిస్తుందని అందరూ ఆశిస్తున్నారు. మరో పక్క కూటమి అభ్యర్థి ఎలాగైనా గెలవాలని చూస్తున్నారు. అధికార పార్టీ కావడంతో యంత్రాంగం మద్దతుతోనే ప్రచారం నిర్వహించారు. పిఠాపురంలో ఏకంగా కమిషనర్ స్వయంగా ప్రచారంలో పాల్గొనడంపైనా పలు విమర్శలు వినిపించాయి. నామినేషన్ నుంచి ఇప్పటి వరకూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నా ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంపైనా పలు విమర్శలు వినిపిస్తున్నాయి. మరో వైపు మాజీ ఎంపీ హర్షకుమార్ కుమారుడు బరిలో ఉన్నాడు. కొన్ని ఓట్లను చీలుస్తారని భావిస్తున్నా, ఇది పెద్దగా ప్రభావం చూపదనే అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకులు వ్యక్తం

చేస్తున్నారు.

పురుష ఓటర్లే అధికం...

ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఓటర్లలో పురుష ఓటర్లే అధికంగా ఉన్నారు. మొత్తంగా 3,14,984 మంది పట్టభద్రుల ఓటర్లున్నారు. ఇందులో 1,83,347 మంది పురుష ఓటర్లు, 1,31,618 మంది మహిళా ఓటర్లు, 19 మంది ఇతర ఓటర్లున్నారు.

ఈనెల 27న పోలింగ్ జరుగనుంది. ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో 113 మండలాల్లో పోలింగ్ జరుగనుంది. దీని కోసం 440 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామగ్రిని ఆయా రెవెన్యూ డివిజనల్ కేంద్రాలకు ఇప్పటికే తరలించారు. వాటిని స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. బుధవారం ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద వీటిని అందజేయనున్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నలుగురు సిబ్బంది, ఒక సూక్ష్మ పరిశీలకులు, ఒక వీడియో గ్రాఫర్‌ను నియమించారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఇవే....

తూర్పుగోదావరి జిల్లా : రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల

కాకినాడ జిల్లా : కాకినాడ ఎంసి.లారిన్ హైస్కూల్, పెద్దాపురం ఆర్‌డిఒ కార్యాలయం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా : అమలాపురం అగ్రహారంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, రామచంద్రాపురంలోని విఎస్ఎం ఇంజినీరింగ్ కళాశాల, కొత్తపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల

ఎఎస్ఆర్ జిల్లా : రంపచోడవరం సబ్ కలెక్టర్ ఆఫీసు, చింతూరు సబ్ కలెక్టర్ కార్యాలయం

పశ్చిమగోదావరి జిల్లా : భీమవరం, నర్సాపురం, తాడేపల్లిగూడెం ఆర్‌డిఒ కార్యాలయాలు

ఏలూరు జిల్లా : ఏలూరు కలెక్టరేట్ సమీపంలోని గిరిజన భవన్, జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ కార్యాలయం

ప్రలోభాల వల

ప్రచారానికి తెరపడటంతో అధికార పార్టీ ప్రలోభాలకు తెరలేపింది. ఇప్పటికే టిడిపి నాయకులు ఆయా పట్టభద్రుల ఓటర్లకు ఫోన్లు చేసి ప్రలోభపెడుతున్నారు. రాజమహేంద్రవరం రూరల్, రాజమహేంద్రవరం, కడియం ప్రాంతాల్లో ఈ పరిస్థితి కనిపించింది. దీనిపై పిడిఎఫ్ అభ్యర్థి అనుచరులు ఎలక్షన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. భారీగా ప్రలోభపెట్టేందుకు అధికార పార్టీ నాయకులు ఇప్పటికే అన్ని సరంజామా సిద్ధం చేసుకున్నట్టు సమాచారం.

పేపర్‌మిల్లు గేటు వద్ద నిరసన తెలుపుతున్న పరంపర కార్మికులు

పేపర్‌మిల్లు పరంపర కార్మికుల ధర్నా

ప్రవీణ్‌చౌదరి, మాజీ ఎంపీ భరత్, యాజమాన్యం మోసం చేశారని గగ్గోలు

వేతనం తగ్గించి ఇస్తున్నారని ఆవేదన, న్యాయం చేయాలని వేడుకోలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పరంపర-1, 2 లో ఉద్యోగాలు పొందిన తమను మిల్లు కార్మిక నాయకుడు చిట్టూరి ప్రవీణ్ చౌదరి, మాజీ ఎంపీ భరత్, మిల్లు యాజమాన్యం మోసం చేశారని పరంపర కార్మికులు ఆరోపించారు. పరంపర స్కీంలో పేపరు మిల్లులో ఉద్యోగాలు పొందిన 111 మంది యువ కార్మికులు మంగళవారం మిల్లు మెయిన్ గేటు వద్ద ఆందోళన చేపట్టారు. సమానపనికి సమాన జీతం ఇవ్వాలని, చీకటి ఒప్పందం రద్దు చేయాలని, యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలని, స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈసందర్భంగా పరంపర కార్మికుడు కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ తమ తలిదండ్రులు 40 ఏళ్ళపాటు మిల్లులో ఉద్యోగాలు చేశారని ప్రవీణ్ చౌదరి వారిచేత వీఆర్ఎస్ తీసుకునేలా చేసి ఆ ఉద్యోగం తమకు ఇస్తామని చెప్పి పరంపర-1, 2 లో ఉద్యోగాలు వేయించారని చెప్పారు. కొందరి దగ్గర రూ2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు డబ్బు తీసుకున్నారని చెప్పారు. యాజమాన్యం ఇచ్చిన నియామకం ఉత్తర్వుల్లో రెండేళ్ళు ట్రైనింగ్ అని ఆ సమయంలో నెలకు రూ.13,000 ఇస్తారని, తర్వాత నెలకు రూ. 29 వేలు జీతం అని చెప్పారని అయితే ట్రైనింగ్ సమయంలో నెలకు రూ. 8 వేలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. అయితే 23 రోజులు సమ్మె జరగడంతో మరో ఆరు నెలలు ట్రైనింగ్ పెంచారని పూర్తయ్యాక నెలకు రూ. 18 వేలు ఇస్తున్నారని ఇది తమను మోసం చేయడమేనని మండిపడ్డారు. యాజమాన్యాన్ని అడిగితే తమకు సంబంధం లేదని, వెళ్ళి ప్రవీణ్ చౌదరిని అడగండని చెప్పి తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రవీణ్ చౌదరిని నిలదీస్తే తనకు సంబంధం లేదని, ఆ డబ్బు అప్పుడు ఎంపీగా ఉన్న మార్గాని భరత్, మిల్లుకు చెందిన ముఖేష్ జైన్, జయకష్ణ తదితరులకు ఇచ్చానని చెబుతున్నాడని కల్యాణ్ వివరించారు. ఈ పరంపర అగ్రిమెంటు సమయంలోనే ఆప్పటి ప్రతిపక్ష నేత ఇప్పటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముందుగానే తమను హెచ్చరించి, మీకు మోసం జరుగుతోంది జాగ్రత్త అని చెప్పారని కాని తాము ఉద్యోగం వస్తుందన్న ఆశతో ఆయన మాటలు పెడ చెవిన పెట్టామని, దాని ఫలితంగా ఇప్పుడు నష్ట పోతున్నామని చెప్పారు. తమకు కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే, ఎంపీలు ఆదుకుని న్యాయం చేయాలని కోరారు.మరో కార్మికుడు జోగారావు మాట్లాడుతూ తమకు జరిగిన మోసంపై కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు వారు చెప్పారు. తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కార్మికులు కోరారు.

పోలింగ్ మెటీరియల్‌ను జాగ్రత్తగా తరలించాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

పోలింగ్ సామగ్రిని అత్యంత పకడ్బందీగా తరలించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులకు సూచించారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సహాయ రిటర్నింగ్ అధికారి టి .సీతారామమూర్తి, ఆర్‌డిఒ కృష్ణనాయక్, తహశీల్దార్ పాపారావులతో కలిసి ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ ఫారాలను ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 92. పోలింగ్ కేంద్రాలకు 15 రూట్‌ల ద్వారా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందికి, మెటీరియల్ తరలిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది ముందుగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకునేలా చర్యలూ తీసుకోవాలన్నారు. సాయింత్రంలోగా ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సజావుగా ఎన్నికలు నిర్వహణ కోసం 400 మంది పోలీసులు నియమించామన్నారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

రాఘవులు విజయం కోసం ప్రచారం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టబద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి దిడ్ల వీరరాఘవులుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండలంలో ప్రజాసంఘాల నాయకులు మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉండ్రాజవరంలో సిఐటియు నాయకులు తూరుగోపు వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కార్తీక్, దిడ్ల అభిమానులు, అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. వారికి నమూనా బ్యాలెట్ పత్రాలను అందించారు. పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ప్రజలకు చేసిన సేవలను వివరించారు. పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాల్సిన ఆవశ్యకతను వివరించారు.

ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

వేదిత స్మార్ట్ స్కూల్ ప్రారంభం

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని జగన్నాథపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన వేదిత స్మార్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలానుగుణంగా విద్యార్థులకు సాంకేత పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణా అలవర్చి, మేధాశక్తిని పెంపొందించాలన్నారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ వేములపల్లి సుబ్రహ్మణ్యం, తరుణ్ మాట్లాడుతూ సామాన్యులకు మధ్య తరగతి వారికి అందుబాటులో నర్సరీ నుంచి ఏడో తరగతి వరకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీతో, సువిశాలమైన ఆట స్థలంతో, సాంకేత పరిజ్ఞానంతో కూడిన విద్యా బోధన అందిస్తామని తెలిపారు. టిడిపి మండల అధ్యక్షులు రొంగల సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు పసుమర్తి గంగాధర్, పసుమర్తి పెద్దబ్బులు, కాట్రగడ్డ సురేష్, వేములపల్లి సత్యనారాయణ, రాయుడు కూటమి సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు

రాఘవులు గెలుపు అత్యంత అవసరం

ప్రజాశక్తితో ఉపాధ్యాయ ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి

శాసన మండలిలో పిడిఎఫ్ ప్రాతినిధ్యం పెంచేందుకు మద్దతివ్వండి

ప్రజాశక్తి - భీమవరం

కేంద్రంలో పెద్దల సభగా ఉన్న రాజ్యసభ, రాష్ట్రంలో శాసనమండలిని రాజ్యాంగం ఏర్పాటు చేసింది. అయితే ఇక్కడ డబ్బున్నవాళ్లు, పెత్తందారులు, కార్పొరేట్ శక్తులు రాజ్యమేలు తున్నాయి. సామాజిక అవసరాలకు అవసరమైన చట్టాలు కాకుండా డబ్బున్న వాళ్లకు అనుకూలంగా చట్టాలు రూపొందించుకుంటాయనే ఉద్దేశంతో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ శాసనమండలిలో కూడా మేధావి వర్గం ఉండాలని ఐదు ఉపాధ్యాయ ఎంఎల్‌సి, మరో ఐదు గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సిలను ఎన్నుకునేందుకు అవకాశం కల్పించారు. అయితే ఈ పది స్థానాల్లో ఏడు స్థానాలు రాజకీయ కార్పొరేట్లు కైవసం చేసుకున్నారు. పిడిఎఫ్ ఉంటే ప్రజా సమస్యలు, సామాజిక సమస్యలతోపాటు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించే గొంతుకగా నిలుస్తుంది. ప్రస్తుతం జరుగుతున్న కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్, ఉత్తరాంధ్ర టీచర్ ఎంఎల్‌సి ఎన్నికలతోపాటు ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికలు జరుగుతున్నాయి. ఇది ఎన్నికల్లో పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న వారికి రాజకీయాలకు అతీతంగా ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నాను. 2007 నుంచి ఇప్పటివరకూ పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ప్రజాస్వామ్య విలువలు కలిగి నీతినిజాయతీగా పనిచేస్తారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా శాసనమండలిలో గొంతెత్తడంతో పాటు ప్రజా ఉద్యమాలకు ప్రత్యక్షంగా బాసటగా నిలుస్తారు. ఈ నేపథ్యంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతో ఉంది. రాజకీయాలకు అతీతంగా సమాజం మొత్తం గురించి ముఖ్యంగా విద్య, ఉపాధి రంగం గురించి స్వతంత్రంగా ఆలోచించగలిగి ప్రభుత్వానికి సూచనలు చేయగలిగే వ్యక్తిని గ్రాడ్యుయేట్లు అందరూ కలిసి ఎన్నుకోవాల్సి ఉంది. స్వతంత్ర మేధావులు అవసరం. అందువల్ల మేధావి వర్గానికి చెందిన గ్రాడ్యుయేట్లు మేధావి, ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయ, ఉద్యోగ కార్మిక ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిన అనుభవజ్ఞుడు, నిజాయతీపరుడు, నిర్భయుడు అయిన దిడ్ల వీర రాఘవులుకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను.

ఉద్యమాలే రాఘవులుకు ఊపిరి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరం మండలం టేకి గ్రామానికి చెందిన దిడ్ల వీర రాఘవులు (డివి.రాఘవులు) ఉద్యమాలే ఊపిరిగా జీవించారు. 40 ఏళ్ల పాటు ఉపాధ్యాయునిగా పనిచేశారు. 10 ఏళ్లపాటు యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా, 12 ఏళ్లు జిల్లా కార్యదర్శిగా, ఐదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. మరో రెండేళ్లు రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా, రెండేళ్ల పాటు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 2018 నుంచి ప్రస్తుతం వరకూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జెఎసి కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 40 ఏళ్ల ఉద్యోగ జీవితంలో 35 ఏళ్లు యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘంలో వివిధ బాధ్యతల్లో పనిచేశారు. యుటిఎఫ్ చేపట్టిన ప్రతి పోరాటంలో భాగస్వామిగా ఉన్నారు. ఐక్య ఉద్యమాలకు నాయకత్వం వహించి అందరిలో ఒకడిగా మెలుగుతూ ముందుకు సాగుతున్నారు.

కూటమి ప్రభుత్వ వ్యతిరేక పవనాలే పిడిఎఫ్ గెలుపునకు పునాది

కూటమి ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో అటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు,

నిరుద్యోగుల్లో కూడా కూటమి ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి ఉంది. దీంతో పిడిఎఫ్ అభ్యర్థి రాఘవులుకు ఓటర్లు మద్దతు లభిస్తోంది. ధన బలంతో గెలిచిన వాళ్లు వారి ఆస్తులు, సంస్థల పెంపుకోసమే పనిచేశారు తప్ప హక్కులు, సమస్యల కోసం పనిచేసిన వారు ఒక్క పిడిఎఫ్ తప్ప ఎవరూ లేరు. 2007 నుంచి సుమారు 18 ఏళ్ల పాటు పిడిఎఫ్ తరపున పోటీ చేసి గెలిచి ప్రజా సమస్యలపై పోరాడారు. అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మిల్స్, వాలంటీర్లు, నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కర్షకులు, రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల సమస్యలపై ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొన్నారు.

పురుగు మందులు ఎక్కువగా వాడరాదు

ప్రజాశక్తి - గోపాలపురం

విచక్షణారహితంగా పురుగు మందులను వాడరాదని కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రం కీటక విభాగ శాస్త్రవేత్త విజయప్రసాద్ రైతులకు సూచించారు. జగన్నాథపురం, భీమోలు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు పలు సూచనలు ఇచ్చారు. సస్యరక్షణ, పలు యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఒ బి.రాజారావు, గ్రామ సహాయకులు సుజాత, ఉష , దేవరపల్లి ఉద్యాన విస్తరణాధికారి వివేక్, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఉమకు 'బ్రెయిన్ ఫీడ్' ఉమెన్ అవార్డు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని పాలంగిలో గోల్డెన్ కిడ్స్ స్కూల్‌ను నిర్వహిస్తున్న బి.ఉమకు ప్రతిష్టాత్మక బ్రెయిన్ ఫీడ్ ఎక్సెంప్లరీ ఉమెన్ ఆఫ్ ఎడ్యుకేషన్ అవార్డు -2025 వచ్చింది. ఆదివారం హైదరాబాద్ కల్చరల్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె ఈ అవార్డును అందుకున్నారు. విద్యారంగంలో చేసిన వినూత్న ఆలోచనలు, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి నిబద్ధతను ప్రదర్శించినందుకు ఈ అవార్డు దక్కిందని ఆమె తలెఇపారు. ప్రతి విద్యార్థిపైనా వ్యక్తిగత శ్రద్ధతో పాటు, సాంస్కృతిక, సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు.

అవార్డు అందుకుంటున్న ఉమ



రాయితీలను ఉపయోగించుకోవాలి

ఉద్యానవన శాఖాధికారి బబిత

ప్రజాశక్తి - నల్లజర్ల

పామాయిల్‌కు సంబంధించి ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను ఉపయోగించుకోవాలని ఉద్యానవన శాఖాధికారి ఎం.బబిత రైతులకు సూచించారు. పుల్లలపాడులో నిమ్మ, పామాయిల్ రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ అల్లూరి సూర్యచంద్రరావు అధ్యక్షతన శిక్షణా కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పామాయిల్ మొక్కలకు, ఎరువులకు, అంతర పంటలసాగుకు నాలుగు ఏళ్ల పాటు మెయింటినెన్స్ కోసం హెక్టార్‌కు రూ.69,599 ప్రభుత్వం అందిస్తున్నారు. మొక్కలను ఉచితంగా సరఫరా చేస్తున్నారని, మొక్కలు దూబచర్ల నర్సరీలో అందుబాటులో ఉన్నాయన్నారు. బోరుపై సాగు చేస్తున్న ప్రతి రైతు కూడా డ్రిప్ ద్వారా సాగు చేసేలా, ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌లో కొత్త మార్గదర్శకాలను ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. అవి ఏప్రిల్ నుంచి అమల్లోకి వస్తాయన్నారు. ఐదు ఎకరాలు లోపు రైతులకు 90 శాతం రాయితీ, ఐదు ఎకరాల నుంచి పది ఎకరాలకు 70శాతం, 10 ఎకరాల పైబడిన రైతులకు 50శాతం రాయితీ, ఎస్‌సి, ఎస్‌టి రైతులకు 100 శాతం రాయితీపై డ్రిప్‌ను ఇస్తున్నట్టు తెలిపారు. రైతులందరూ వీటిని వినియోగించుకోవాలని కోరారు. అలాగే యంత్ర పరికరాలు, కోతానంతర పద్ధతులను వివరించారు. అనంతరం వెంకట రామన్నగూడెం కెవికె నుంచి వచ్చిన డాక్టర్ రేఖ, క్షేత్ర సాయి పర్యవేక్షణ చేసి మాట్లాడారు. గ్రామంలో నిమ్మ తోటలకు ఎక్కువ సూక్ష్మ పోషక లోపాలు ఉన్నట్లు తెలిపారు. చెట్లు పూత పిందెలతో ఉన్నప్పుడు తవ్వడం దున్నడం చేయరాదు. ఒక 1 మిల్లీలీటర్ ప్లానోఫిక్స్‌ను 4.5 లీటర్ల నీటిలో లేదా 10 పిపిఎం 2,4-డి ఒక గ్రాముని 100 లీటర్ల నీటిలో కలిపి పూత సమయంలో ఒకసారి, పిందే గోళి కాయ సైజులో ఉన్నప్పుడు మరోసారి, కోతకు రెండు నెలల ముందు పిచికారి చేయాలన్నారు. దీని వల్ల మంచి దిగుబడి పొందొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది రూప, విజయ్, రామకృష్ణ, జడ్‌బిఎన్ఎఫ్ సిబ్బంది, డ్రిప్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

గవర్నర్‌తో అవాస్తవాలు చెప్పించారు

ప్రజాశక్తి - చాగల్లు

అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ నోట రాష్ట్ర ప్రభుత్వం అబద్దాల చెప్పించిందని రైతు సంఘం జిల్లా కన్వీనర్ గారపాటి వెంకటసుబ్బారావు అన్నారు. సోమవారం గవర్నర్ ప్రసంగంలో రైతుల కష్టాలు లేనని చెప్పడం దారుణమన్నారు. రైతులు వారి పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పులు చేసి వ్యవసాయం చేస్తే గిట్టుబాటు ధర లేక తిరిగి అప్పుల పాలవుతున్నారన్నారు. పుండుపై కారం జల్లినట్టు రైతులు మనోభావాలు దెబ్బతినేలా అసెంబ్లీలో గౌరవ గవర్నర్ చేత అబద్ధాలు చెప్పించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పట్ల సానుకూలంగా స్పందించి గిట్టుబాటు ధర కల్పించేలా, దళారి వ్యవస్థ లేకుండా, అప్పులు పాలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సహకారం చేసేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలు గుప్పించడం తప్ప రైతులను ఆదుకునే చర్యలు తీసుకోవట్లేదని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పట్ల కౌలు రైతుల పట్ల సానుకూలంగా స్పందించాలని కోరారు. వరికి గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్నారన్నారు. కేరళ ప్రభుత్వం మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం కూడా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరటితోట ఎకరానికి రూ.లక్ష వరకు ఖర్చు అవుతుందని, గిట్టుబాటు ధర లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. రాష్ట్రంలో చక్కెర కర్మాగారాలను తెరిపించాలన్నారు. గతేడాది జులై, ఆగస్టు నెలలో వచ్చిన వరదలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం ఇప్పటివరకు అందలేదన్నారు. కాంప్లెక్స్ ఎరువులకు సబ్సిడీ ఇవ్వాలన్నారు.

రాధాకుమారి సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి-నల్లజర్ల

ఏళ్ల తరబడి నల్లజర్ల మండల ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పబ్లిక్ హెల్త్ నర్స్‌గా రాధాకుమారి అందించిన వైద్య సేవలు ఎనలేనివని నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారులు డాక్టర్ తెల్లం గంగాధరరావు, డాక్టర్ మహ్మద్ సిరాజుద్దీన్ అన్నారు. ఇటీవల ఆమె అకాల మరణం పొందారు. ఈ మేరకు మంగళవారం పిహెచ్‌సిలో వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకుమారితో తమకున్న అనుబంధాన్ని తోటి సిబ్బంది పంచుకున్నారు. రెండు నిమిషాలు మౌనం సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి పర్యవేక్షకులు అన్నమ్మ, సత్యనారాయణ, ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ డానియేలు రాజు, వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జివివి.ప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

రాధాకుమారికి సంతాపం తెలుపుతున్న సిబ్బంది

యువకులను అభినందిస్తున్నమల్లాడి

యానాం యువకుల ప్రతిభ

ప్రజాశక్తి - యానాం

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రంలో నిర్వహించిన అంతరాష్ట్ర యువ సమ్మేళనంలో యానాం యువకులు తమ ప్రతిభను చాటుకున్నారు. యానాం నుంచి సమ్మేళనంలో పాల్గొన్న మన్నే కిరణ్‌కుమార్, లంక వినయ్, దండకడియాల ప్రశాంత్, దూడల సతీష్, పెద్దిమేని ప్రసాద్ మంగళవారం పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, యువజన అధికారి తిర్రి గోపిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజేతలను వారు అభినందించారు.

ఆలయంలో విశేష పూజలు

ప్రజాశక్తి - యానాం

స్థానిక గోపాల్ నగర్ రామరాజు గార్డెన్లో నిర్మించిన ధనలక్ష్మి, కళ్యాణ లక్ష్మి అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. వందల మంది భక్తులతో చండీహోమం నిర్వహించారు. కళాకారులు బాల బాలికలతో నిర్వహించిన కోలాటం యాత్రికులను ఆకట్టుకుంది. చింతా బుల్లియ్య కుమారులు వెంకటగణేష్, శివ కుటుంబ సభ్యులు కల్యాణం నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అశోక్

చెత్త వేస్తే ఊరుకోం...

ప్రజాశక్తి - యానాం

స్థానిక కనకాల పేట, యుకెవి నగర్, భీమ్ నగర్ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న డంపింగ్ యార్డ్‌లో చెత్త వేస్తే ఊరుకోబోమని మంగళవారం స్థానికులు ఆందోళనకు దిగారు. పాతికేళ్లుగా ఆ డంపింగ్ యార్డ్ వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌కి ఫిర్యాదు చేయగా డంపింగ్ యార్డ్‌లో చెత్త వేయకూడదని హెచ్ఆర్ సంస్థ హెచ్చరించడంతో చెత్త వేయడం లేదని అన్నారు. డంపింగ్ యార్డ్ వద్దకు స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఎఒ మునిస్వామి చేరుకుని తఆందోళనకారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అశోక్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది లేనిచోట డంపింగ్ యార్డ్ పెట్టాలని, ప్రభుత్వానికి సూచించిన పట్టించుకోలేదని అన్నారు. ఇకపై ఇంటింటికి వెళ్లి సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డ్‌లో వేయకూడదని ఆర్ఎఒ మునిస్వామికి సూచించారు. ఉన్న చెత్తను కూడా రీసైక్లింగ్ చేసే విధంగా వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని కోరతానని తెలిపారు. త్వరలో కొన్ని ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి తహశీల్దార్

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రతి ఓటరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌ఛార్జి తహశీల్దార్ భారతి కోరారు. తాళ్లపూడిలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పోలింగ్‌కేంద్రాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎఎస్ఒ జోడాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఓటరు ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తింపు కార్డును తీసుకెళ్లాలన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద అధికారులు ఇచ్చే పెన్నుతోనే ప్రాధాన్యత ప్రకారం అంకెలు వేయాలన్నారు. ఆమె వెంట విఆర్ఒలు ప్రకాష్, లీల, సంజీవ్ ఉన్నారు.

కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

నియోజకవర్గంలో భూ కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కొమరగిరి గ్రామంలో కబ్జాలకు గురియైన ప్రభుత్వ భూమిని సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమరగిరి గ్రామంలో 71 ఎకరాల భూమిని గత ప్రభుత్వం ప్రజాధనంతో కొనుగోలు చేసిందని, అందులో 31 ఎకరాల్లో లే అవుట్‌ను వేసిందన్నారు. అయితే ప్రస్తుతం ఆ భూమిని కొందరు వ్యక్తులు 41 ఎకరాలను ఆక్రమించి వివిధ రకాల పంటను సాగు చేస్తున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు అవసరమైన ఇళ్ల స్థలాలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆ భూమిని తామే స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేస్తామని హెచ్చరించారు. ఈ పర్యటనలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బాడకొండ, నాయకులు తోకల ప్రసాద్, రామకృష్ణ, కేశవరం అప్పలరాజు, కె.గోవింద్, జె.అప్పన్న, శాంతి, సత్యవతి పాల్గొన్నారు.

ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణ

ప్రజాశక్తి-కడియం

కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు జరిగిన జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదైన 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలు సమగ్రాభివృద్ధికి కృషి చేసి, వారికి మొదటి తరగతికి కావాల్సిన నైపుణ్యాలను పెంచే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. అలాగే పిల్లలు పాఠశాలకు వెళ్లేందుకు ఎలా సంసిద్ధత చేయాలో కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు మణికుమార్, నాగేశ్వరరావు, జిల్లా రిసోర్స్ పర్సన్స్ ఇ.సూర్యనారాయణమ్మ, డి.ప్రసాద్, కెఎస్ఆర్.మూర్తి, సత్యశ్రీ, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు : అంగన్‌వాడీలకు ఆరు రోజుల పాటు చాగల్లు జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించిన జ్ఞానజ్యోతి శిక్షణ మంగళవారంతో ముగిసింది. చివరి రోజు శిక్షణను ఎంఇఒ యు.గురునాథం ప్రారంభించారు. మొత్తం 54 మంది అంగన్‌వాడీలు శిక్షణ పొందారాన్నరు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పద్మావతి, శిరీష, ఎడ్యుకేషన్ శాఖ నుంచి పిల్లి శ్రీనివాసమూర్తి, జె.నాగరాటాలు,

చాగల్లులో...

గోపాలపురంలో పాల్గొన్న అంగన్‌వాడీలు

విజివి.సుబ్బలక్ష్మి, ఎంఇఒ-2 సుభాకర్, హెచ్ఎం మోహనకృష్ణ, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

గోకవరం : కోరుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గోకవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 74 మంది అంగన్‌వాడీలకు నిర్వహించిన జ్ఞానజ్యోతి శిక్షణ మంగళవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పి.సత్యన్నారాయణరెడ్డి, ఎసిడిపిఒ పి.వరలక్ష్మి, డిఆర్‌పిలు, స్కూల్ టీచర్స్ డి.సత్యనారాయణ, ఎం.సురేఖ, ఆర్.హరితపల్లవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, పి.ఇందిరారాణి, చంద్రమ్మ, రంజని పాల్గొన్నారు.

గోపాలపురం : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీలకు నిర్వహించిన జ్ఞానజ్యోతి శిక్షణ ముగిసింది. ముగింపు సమావేశంలో జి. శ్రీనివాసరావు, ఎ.మహేశ్వరరావు, డి.ఎస్తేరురాణి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ మెరపల నాగేశ్వరరావు, ఉచ్చుల బాలాజీ అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రమణ, విజయకుమారి, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ స్థలం సొంత ప్రయోజనాలకా?

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక జెఎన్ రోడ్డులో సూర్య గార్డెన్స్ ఎదురుగా గల పందిరి మహాదేవుడు సత్రానికి చెందిన దాదాపు నాలుగు ఎకరాల స్థల వ్యవహారం చూస్తుంటే అన్యక్రాంతం చేస్తారా అనే అనుమానం కలుగుతోందని మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నగరంలో ఎన్నో అక్రమాలు, దారుణాలు జరుగుతున్నాయన్నారు. తాజాగా దేవదాయ శాఖకు చెందిన ఈ స్థలాన్ని పెళ్లిళ్ల కోసం ఎలా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ఎంఎల్ఎ ఆదిరెడ్డి వాసు మేనమామ ఇంట్లో పెళ్లికోసం కోట్ల రూపాయల విలువ చేసే ఈ స్థలాన్ని ఏ ప్రాతిపదికన ఇచ్చారనిప్రశ్నించారు. పోనీ లీజుకి వేలం వేసిన దాఖలాలు కూడా లేవన్నారు. గతంలో ఈ స్థలాన్ని లీజుకివ్వడానికి వేలం వేయాలని ఎండోమెంట్ అధికారులు ప్రయత్నించడం, తక్కువ రేటుకి లీజుకి కొట్టేయాలని కొందరు ప్రయత్నించడం జరిగాయన్నారు. విషయం తన దృష్టికి రావడంతో అడ్డుకట్ట వేసి, ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండా కాపాడానని తెలిపారు. కోట్ల రూపాయల విలువైన పిఎంకె సత్రం స్థలాన్ని పెళ్లిళ్ల కోసం, పార్కింగ్ కోసం వినియోగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ వ్యవహారం వెనుక అసలు ఏం లావాదేవీలు జరిగాయో తేల్చాలని అయన డిమాండ్ చేశారు. కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత వ్యక్తులు, అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ-శ్రమ్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి-కడియం

మాట్లాడుతన్న ఎంఇఒ మణికుమార్

అసంఘటిత కార్మికుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-శ్రమ్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి ఎంఎస్.మణికుమార్ అన్నారు. మంగళవారం వేమగిరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈ-శ్రమ్ కార్డులను ఆయాలకు, మధ్యాహ్న భోజన వర్కర్స్‌కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మణికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను పేదలు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. మరో మండల విద్యాశాఖాధికారి వై.నాగేశ్వంరావు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలు, డిఎస్ఇఒ ఉత్తర్వుల మేరకు ఈ-శ్రమ్ కార్డులు రిజిస్టర్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష ఇంజినీర్ కె.వీరభద్రరావు, హెచ్ఎం కె.జయరాజు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ డి.సాయికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

తడి, పొడి చెత్తపై డ్వాక్రా సంఘాల మహిళలకు మంగళవారం అవగాహన కల్పించారు. వడ్లూలు సంపద తయారీ కేంద్రం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వివివిఎస్.రామారావు మాట్లాడారు. ఇంటింటికీ వస్తున్న పారిశుధ్య కార్మికులకు తడి, పొడి చెత్తలను వేర్వేరుగా అందించాలన్నారు. ఈ చెత్తను సంపద తయారీ కేంద్రాలకు చేరవేస్తే సేంద్రియ ఎరువులను తయారు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పారిశుధ్య కో-ఆర్డినేటర్ కె.ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి రాజకుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కిట్లను అందిస్తున్న తహశీల్దార్

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు బండి వెంకటేశ్వరరావు సాయం అందించారు. బాధితులు చివటం గ్రామానికి చెందిన నీలం తులసమ్మ, సూర్యారావుపాలేనికి చెందిన గుమ్మడి లక్ష్మిలకు ఈ కిట్లను తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అసహాయులను ఆర్థికంగా ఆదుకున్నప్పుడే మానవత్వం పరిఢవిల్లుతుందన్నారు తక్షణ సహాయంగా ప్రభుత్వం అందించిన బియ్యం మినహా మరే ఇతర సహాయాలు వారికి ఇంతవరకు అందలేదు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల విఆర్ఒలు, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా భీమేశ్వరుని కల్యాణం

ప్రజాశక్తి - సామర్లకోట

భీమేశ్వరాలయంలో భీమేశ్వర స్వామి బాలా త్రిపుర సుందరి అమ్మవార్ల దివ్య కల్యాణ మహోత్సవం సోమవారం రాత్రి కనుల పండుగగా నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి బల్ల నీలకంఠం, చీఫ్ ఫెస్టివల్ అధికారి టి.సూర్యనారాయణ పర్యవేక్షణలో ఈ వేడుక జరిగింది. ఈ వేడుకలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, పెద్దఎత్తున యాత్రికులు పాల్గొన్నారు. అన్నవరం దేవస్థానం తరపున ఇఒ సుబ్బారావు దంపతులు స్వామి, అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. గంజి బూరిబాబు కుటుంబం ముత్యాల తలంబ్రాలను అందజేశారు. పూజల అనంతరం భక్తులకు ప్రత్యేక ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కళ్యాణ పూజల్లో ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు కంటే జగదీష్ మోహన్, టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, నిమ్మకాయల కిరణ్, వల్లూరి దొరబాబు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న తహశీల్దార్

మద్యం అమ్మకాలు బంద్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పట్టభద్రుల ఎంఎల్‌సి పోలింగ్‌కు అన్ని ఏర్పాటు చేశామని, ప్రచారం ముగియడంతో ఎన్నికల నిబంధనల మేరకు మద్యం షాపులున మూసేశారని తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్ తెలిపారు. మండలంలో పురుష ఓటర్లు 1,575, మహిళలు 1,076 మొత్తం 2,651 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. 369, 370 పోలింగ్ బూత్‌లను ఉండ్రాజకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 371,372 బూత్‌లను ఉండ్రాజవరం ఎంపిపి పాఠశాల నెంబర్-2లో ఏర్పాటు చేవామన్నారు. గురువారం ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఓటర్ గుర్తింపు కార్డు, లేదా ఆధార్ కార్డును ఓటు హక్కు వినియోగించుకునేందుకు తీసుకురావాలన్నారు.

ట్రాఫిక్‌కు అవరోధం కలిగిస్తే చర్యలు

ప్రజాశక్తి - తాళ్లపూడి

ట్రాఫిక్‌కు అవరోధం కలిగిస్తే చర్యలు తప్పవని తాళ్లపూడి ఎస్ఐ టి.రామకృష్ణ హెచ్చరించారు. తాళ్లపూడిలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా మెయిన్ బజార్‌లో పెట్రోలింగ్ నిర్వహిస్తూ రోడ్లపై ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించేలా ఉన్న ప్రయివేటు వాహనాలను ఖాళీ చేయించారు. వీటిని ఖాళీ ప్రదేశంలో పెట్టుకోవాలని హెచ్చరికలు జారీ చేశారు. రోడ్డుపై పార్కు చేసిన వాహనాలకు అపరాధ రుసుం వేశారు. రోడ్డుపై సామగ్రిని పెట్టరాదని వ్యాపారులకు సూచించారు. కొనుగోలుదారుల వాహనాలను వేరే ప్రదేశంలో పెట్టేలా షాపుల యజమానులు చర్యలు తీసుకోవాలన్నారు.

ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న పోలీసులు

స్నానాలకు సదుపాయాలు కల్పించండి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నాయకులతో కలిసి ఘాట్లను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ వాసు

మహాశివరాత్రి పుణ్య స్నానాలు ఆచరించేందుకు వచ్చే యాత్రికులకు పూర్తి సౌకర్యాలు కల్పించాలని రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన కూటమి నాయకులు కాశి నవీన్‌కుమార్, అత్తి సత్యనారాయణ, రెడ్డి మణేశ్వరరావు, ఉమా మార్కండేయ స్వామి ఆలయ మాజీ చైర్మన్ యిన్నమూరి దీపు తదితరులతో కలిసి కోటిలింగాల ఘాట్, చింతాలమ్మ ఘాట్, మార్కండేయ స్వామి ఘాట్‌లను సందర్శించారు. అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ స్నానాల రేవులో నదీ జలాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. బురద లేకుండా ఇసుక వేయాలన్నారు. ఘాట్ల వద్ద పారిశుధ్య కార్మికులను నియమించి ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను నియమించాలని సూచించారు. స్నానాల అనంతరం దైవ దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ ఉమాకోటిలింగేశ్వర స్వామి వారి మరియు
శ్రీ సీతారామస్వామి దేవస్థానం
కోటిలింగాలపేట, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.
స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవములు
ది. 23-02-2025 ఆదివారం నుండి
ది.27-02-2025 గురువారం వరకు

కళ్యాణ మహోత్సవము ది. 23-02-2025 ఆదివారం రాత్రి గం.8-01ని॥లకు
మహాశివరాత్రి ది. 26-02-2025
రథోత్సవం ది. 26-02-2025 మధ్యాహ్నం గం.2-35ని॥లకు
శ్రీ పుష్పోత్సవము ది. 27-02-2025 రాత్రి 7.30 ని॥ల నుండి

శ్రీ ఉమాకోటిలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో జరుగుచున్న పూజా కార్యక్రమాలు
* ప్రతీ సోమవారం సాయంకాలం ప్రదోషకాల సమయంలో స్వామి వారికి పంచామృత అభిషేకములు జరుగును. టిక్కెట్ వెల రూ.100/-లు
* ప్రతీ అమావాస్య తిథి నాడు ఉదయం 7 గం॥లకు కాలభైరవస్వామికి అఘోర పాశుపత అభిషేకం, అఘోర పాశుపత హోమం జరుగుచున్నవి.
* ప్రతీనెలా బహుళ అష్టమి రోజు ఉదయం 8 గం॥లకు శ్రీ కాలభైరవస్వామికి అభిషేకం జరుగును.
* ప్రతీనెలా శుద్ధ ఏకాదశి రోజు శ్రీ కోటిలింగేశ్వర స్వామికి అభిషేకం జరుగుచున్నవి.
* ప్రతీ సంవత్సర వచ్చు మహాశివరాత్రి రోజు రాత్రి 12గం॥లకు లింగోద్భవ కాల సమయంలో శ్రీ కోటిలింగేశ్వర స్వామి వార్కి ప్రత్యేక అభిషేకములు జరుగుచున్నవి. టిక్కెట్ వెల రూ. 200/-లు
* ప్రతీ సంవత్సరం మహాశివరాత్రి రాత్రి 12గం॥లకు లింగోద్భవ కాలంలో అఘోరపాశుపత హోమం, అభిషేకం, అన్నంతో అభిషేకం జరుగుచున్నవి.

కావున భక్తులు యావన్మంది శ్రీ స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించవలసినదిగా కోరుచున్నాము.

గమనిక:- శ్రీ స్వామి వారి ఆలయంలో అర్చకులు, పురోహితులు ద్వారా జరిపించుకొను పూజా కార్యక్రమములకు కూడా దేవస్థానం కౌంటర్ నందు సొమ్ము చెల్లించి టిక్కెట్లు పొందవలెను. టిక్కెటు లేని పూజా కార్యక్రమములు జరుగలేనట్లుగా భావించవలెను.

ఇట్లు
శ్రీ స్వామివారి సేవలో
కార్యనిర్వాహణాధికారిణి,
ఆలయ అర్చకులు మరియు సిబ్బంది

పురపాలక సంఘ కార్యాలయము, పిఠాపురం

ఆర్.ఓ.సి. 474/2024-ఏ1 — తేది: 25-02-2025

2025-2026 జనరల్ మార్కెట్ - రోడ్డు మార్జిన్‌లు, పశువుల వారపు సంత, మేకల కబేళాలలో ఆశీలు వసూలుకు బహిరంగ వేలం నోటీసు

పిఠాపురం పురపాలక సంఘమునకు చెందిన 1) జనరల్ మార్కెట్ - రోడ్ మార్జిన్లు 2) పశువుల వారపు సంత, 3) కబేళా యందు మేకలు, గొర్రెలు, ఎద్దు, దున్న వధశాలలో రుసుములు వసూలు చేసుకునే హక్కునకు తేదీ 05-03-2025 బుధవారం ఉదయం గం॥ 11.00 లకు మునిసిపల్ కార్యాలయములో కమిషనరు వారిచే గాని, వారి అనుమతి పొందిన అధికారిచే గాని బహిరంగ వేలం నిర్వహించబడును.

బహిరంగ వేలములో పాల్గొనే వారు గెజిట్ నోటిఫికేషన్ నెం. 9/2025, తేది. 06-02-2025 నందలి నియమ నిబంధనలకు లోబడి బహిరంగ వేలం నందు పాల్గొనవలెను. లీజు షరతులకు లోబడి ఈ క్రింది తెలిపిన ధరావత్తు సొమ్ము చెల్లించి ఇందులో ఉదహరించిన సాల్వెన్సీ సర్టిఫికెట్ (2025 సంవత్సరములో ఇవ్వబడినది) ఆస్తి దస్తావేజు నకళ్ళు ఎంకంబరెన్సు సర్టిఫికెట్ దాఖలు చేసి (E.C 2025 సంవత్సరములో ఇవ్వబడినది) బహిరంగ వేలములో పాల్గొనవలెను మరియు ధరావత్తును కేవలం నగదు రూపంలో మాత్రమే చెల్లించవలయును.

వ. నెం.	వేలము వివరములు	చెల్లించవలసిన ప్రాథమిక ధరావత్తు	సాల్వెన్సీ విలువ మునిసిపాలిటీ ద్వారా గాని లేదా తహశీల్దారు వారిచే సమర్పించవలసిన విలువ
1	జనరల్ మార్కెట్ (కూరగాయలు, చేపల మార్కెట్, వారపు సంత, రోడ్డు మార్జినులలో రుసుములు వసూలు చేసుకొనే హక్కు)	రూ. 3,10,000/-	రూ. 3,00,000/-
2	పశువుల వారపు సంత, (పశువుల సంత మరియు ర్యాంపు (దిమ్మ) పైన, పశువుల సంతలో పేడ పోగుచేసుకొనే హక్కు మరియు సంత దుకాణాలపైన రుసుములు వసూలు చేసుకొనే హక్కు)	రూ. 1,10,000/-	రూ. 3,00,000/-
3	కబేళాలో కోళ్ళు, మేకలు, గొర్రెలు, ఎద్దు, దున్న వధశాలలో రుసుములు వసూలు చేసుకొనే హక్కు	రూ. 35,000/-	రూ. 1,00,000/-

సం/- **నామ కనకారావు**
కమిషనరు, పిఠాపురం పురపాలక సంఘం

CHANGE OF NAME

I, MOHAMMAD REHANA, W/o Mohammad Yeesu, and Residing at 7-3-33/3, Big Maseed Street, Nidadavole, E.G.Dist., I have Changed my name from **MOHAMMED REHANA (OLD NAME)** to **MOHAMMAD REHANA (NEW NAME).** Henceforth I am being called as **MOHAMMAD REHANA** for all purposes.

In the Court of the II Additional Senior Civil Judge, Kakinada
E.P. No. 23/2024 in **O.S. No. 30/2018**

Between:
Sathi Ganapathi Reddy ...*DHr/ Plaintiff*
AND
Konna Surya Kumari ...*JDr/ Defendant*

To:
J.Dr: Konna Surya Kumari, W/o. K.Srinivas, Hindu, aged 31 years, Occ: Business, Siranya Residency, D.No. 7-285, Anand Gas Agency Gowdan (Bharat Gas), Maruthi Nagar, Thimmapuram, Kakinada Rural Mandal, Kakinada, E.G.Dist.,

పై నెంబరు అమలు గ్రంథములో JDr అయిన మీకు శ్రీ కోర్టు వారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 10-03-2025 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల పై అమలు గ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

మేడపాటి రామారెడ్డి
అడ్వకేట్, డోరు నెం. 23-7-7/1
దుగ్గిరాల వారి వీధి, కాకినాడ
సెల్: 90594 29999

II ADDL. SENIOR CIVIL JUDGE COURT, KAKINADA.
E.A.NO. 26/2024 IN E.P.NO. 57/2014 IN O.S.NO. 434/1993

Petitioners/DHR's:-
MULASA SATYANARAYANA (Died) & Ohters
and
Respondents/JDR's:
M/s. Kathika Nageswararao & Others. (KNR & Others) Firm Rep. by its Managing Director Kathika Nageswararao and Others.
7th Respondent:- Kathika Nageswararao, S/o. Subbarao, D.No. 57-3-40, Yesuvari Street, Jagannaickpur, Kakinada.

పై నెంబరు అమలు గ్రంథములో 7వ JDr అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది. 13-03-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజున **ఉదయం గం. 10.30 ని.ల.కు** మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ వాదన తెలియపర్చుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

BINDU SREE VEMURI
MVJR ASSOCIATES, Advocates
Flat No. B-1, Pydah Heights - II, Ungaralavari Street, Salipeta, Kakinada. Cell: 9491624206
Kakinada. Dt.24-02-2025

NAME CHANGED

I,UPENDER REDDY KALLEM S/O Sudarshan Reddy Kallem ,D.No.3-101,NH-16,ISTS Womens Engineering College,Rajanagaram Mandal,East Godavari Dist-Andhra Pradesh-533294.I have changed **my name from KALLEAM UPENDAR REDDY (Old name) to UPENDER REDDY KALLEM (New Name)** hence forth iam being called **UPENDER REDDY KALLEM S/O Sudarshan Reddy** Kallem, for all purposes.

నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ. 1272/2017, ఐ.ఎ. 920/2008
ఓ.యస్. 202/2003

Between:
1. శ్రీమతి సత్తి బుల్లి వీరమ్మ (డైడ్)
2. శ్రీ సత్తి శ్రీనివాసరెడ్డి
3. శ్రీమతి కొవ్వూరి భద్రమ్మ (డైడ్)

-పిటీషనర్లు/ వాదులు

మరియు

1. శ్రీ గుడిమెట్ల కామిరెడ్డి (డైడ్)
2. శ్రీ గుడిమెట్ల వెంకటరెడ్డి
5. కుమారి గుడిమెట్ల రేవతి & ఇతరులు

-రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

టు: *5వ రెస్పాండెంటు:* కుమారి గుడిమెట్ల రేవతి, తండ్రి: కామిరెడ్డి, నివాసం: కృష్ణంపాలెం గ్రామం, దేవరపల్లి మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు ఐ.ఎ. పిటీషన్‌లో 5వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారు నోటీసులు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా నోటీసులు అమలుపరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా వాయిదా తెలియజేయడమైనది. కావున **ది. 03-03-2025వ తేదీ ఉదయం గం॥ 10.00 లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 03-03-2025

శ్రీ నీరుకొండ సూర్యనారాయణ
స్థలం: కొవ్వూరు — అడ్వకేట్, కొవ్వూరు
తేది:21-02-2025 — సెల్:9440380773

ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. No. 17/2025
E.P. No. 13/2024
O.S. No. 45/2009

Between:
Kondeti Nagaratnam & Others ...*Petitioners/ DHr's*
AND
Raparthi Govindarajulu & Others ...*Respondents/ JDr's*

R-13: Kondeti Satyavathi, W/o. Venkata Rao, age 56 years, House wife, Komaragiri Village, U.Kothapalli Mandal, E.G.Dist., Presently Kakinada District, A.P.

R-19: Jagu Naga Lakshmi, W/o. Subba Rao, age 48 years, House wife, Tallarevu Village, Tallarevu, Jaggampeta, Jaggampeta Mandal, Kakinada District, A.P.

R-20: Kosireddi Veerraju, S/o. Ganga Raju, age 50 years, Cultivation, Gollaprolu Village, Gollaprolu Mandal, Kakinada District, A.P.

పై నెంబరు దావాలో పై నెంబరు E.P. లో శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం పైన ఉదహరించిన R13, R19, R20 లకు ఆర్డరు 21, Rule 22 C.P.C. ప్రకారం నోటీసులు ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపినను మీరు బుద్ధిపూర్వకముగా తీసుకొనడం లేదు. కావున పై నెంబరు E.A. లో శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం పైన ఉదహరించిన R13, R19, R20 JDr's కు హాజరు నిమిత్తం పై కోర్టులో మీకు వాయిదా ది. 04-3-2025న వేసినారు. కావున పైన ఉదహరించిన R13, R19, R20 JDr కు పై కోర్టులో పై E.A. లో హాజరై **ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని వాయిదా అయిన **ది. 04-3-2025న** హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల చెప్పుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు పై శ్రీ కోర్టు వారు తదుపరి చర్య తీసుకొనబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా: 04-3-2025

ఎ.వి.రామారావు, అడ్వకేట్
పిఠాపురం — అడ్వకేట్ టు పిటీషనర్లు/ DHr's
24-2-2025 — పిఠాపురం, కాకినాడ జిల్లా